ప్రజాజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 19 | జూన్ | 2024 | పేజీలు : 5



# గోదారమ్మా త్వరగా...
# వచ్చిపోమ్మా...

2లో

తొలకరి చినుకులు పడ్డాయంటే చాలు రైతన్నలందరికీ ఉరకలేసి అరకలు కట్టేందుకు సన్నద్ధమవుతారు. చిరుజల్లులు పడ్డాయంటే చాలు తెలుగు రాష్ట్రాల్లో అన్నదాతలందరూ ఆనందంగా వ్యవసాయ పనులకు శ్రీకారం చుడుతారు.కానీ దీనికి భిన్నంగా జరుగుతోంది భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న రైతన్నల పరిస్థితి. జూన్ మాసం వచ్చిందంటే చాలు రైతుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. తొలకరి పలకరించిన వ్యవసాయ పనులు ప్రారంభించక దిగాలుగా చూస్తూ " గోదారమ్మా త్వరగా వచ్చిపామ్మా" అంటూ మొక్కులు మొక్కడమే ఇక్కడి అన్నదాతల వంతైంది.

■ భద్రాచలం, ప్రజాజ్యోతి

## వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు...
# అగ్రికల్చర్ డ్రోన్లను ఉపయోగించండి..



**ముంపు ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టాలి...**
**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 18, ప్రజాజ్యోతి:*

గోదావరి వరదలు వల్ల ప్రజలకు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లుతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో గోదావరి వరదలపై ముందస్తు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ఈసారి ప్రయోగాత్మకంగా అగ్రికల్చర్ డ్రోన్లను ఉపయోగించి, చిక్కుకున్న వారికి రక్షించేందుకు వీలుగా డ్రోన్ ద్వారా తాడును బాధితులకు చేరవేయాలని ఆయన తెలిపారు. ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా ముందస్తు ఫ్లడ్ మేనేజ్మెంట్ ప్రణాళిక తయారు చేయాలని చెప్పారు. వరద ముంపుకు గురయ్యే గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ముంపుకు గురయ్యే వరకు వేచి ఉండకుండా ముందస్తుగానే ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా సన్నద్ధంగా ఉండాలని చెప్పారు. వరదల నుండి ప్రజలను కాపాడేందుకు గ్రామస్థాయి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. సన్నాహక సమావేశంలో దిశానిర్దేశం చేసిన అంశాల పట్ల అన్ని శాఖల అధికారులు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. వరదల్లో చిక్కుకున్న వ్యక్తులను రక్షించేందుకు లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్లు, నాటుపడవలు, బోట్లు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. రానున్న నాలుగు నెలల వరకు అనగా అక్టోబర్ మాసం వరకు సరిపోను అన్ని రకాల నిత్యావసర వస్తువులు స్టాకు ఉంచాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని ఆదేశించారు. వరద ముంపు

మిగతా 2లో..

# గోదారమ్మా త్వరగా వచ్చిపోమ్మా...





**భద్రాచలం,జూన్ 18,ప్రజా జ్యోతి.** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం నియోజకవర్గం లోని దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన అనేక గ్రామాలు గోదావరి పరివాహక ప్రాంతాలుగా ఉన్నాయి.. ఈ గ్రామాల్లో నివసించే ప్రజలందరూ వ్యవసాయ ఆధారిత కుటుంబాలు కావడంతో జూన్ మాసం వచ్చిందంటే వరి ,పత్తి, మినుములు, కందులు, పెసర్లు తదితర పంటలను పండించేందుకు సమాయత్తమవుతుంటారు.. కానీ ప్రతి యాట విత్తనాలు నాటి, నారు చేతికి వచ్చే లోగా గోదావరి ప్రవాహం పెరిగి పంట పొలాలను ముంచేత్తుతూ, రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. దీనితో వ్యవసాయ పనులను ప్రారంభించినప్పటికి గోదావరి ప్రవాహం పెరగకుండా నువ్వే కాపాడాలి దేవుడా.. అంటూ దేవుడి మీద భారం వేసి బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వస్తుంది అంటున్నారు ఇక్కడి రైతులు. తెలంగాణకు సరిహద్దు రాష్ట్రాలైన మధ్యప్రదేశ్ – చత్తీస్గడ్ ప్రాంతాలలో అధిక వర్షపాతం నమోదైన ప్రతిసారి ఆ నీరంతా గోదావరి నదిలో కలిసి ప్రవాహం పెరుగుతూ ఉంటుంది. దీని వలన భద్రాచలంలో 50 అడుగుల వరకు గోదావరి ప్రవహిస్తే చాలు దుమ్ముగూడెం మండలానికి చెందిన తూరుబాక ,రేగుపల్లి, నర్సాపురం, లక్ష్మీనగరం, చిన్న బండి రేవు, పెద బండి రేవు, సీతానగరం లాంటి గ్రామాలలో వేసుకున్న పంటలు వరద ప్రవాహంలో కొట్టుకుపోయి రైతులు ప్రతి సంవత్సరం తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు. దీని వలన పంట పొలాల్లో భూసారం తగ్గి, మరల భూసారాన్ని పెంచేందుకు పంట పొలాలకు వరదల వల్ల పట్టిన బురదని తొలగించి, సేంద్రియ ఎరువులను చల్లి, తిరిగి పనులు ప్రారంభించాలి అంటే పని భారమే కాకుండా, ఆర్థికంగా చితికి పోతున్నామని వాపోతున్న గోదావరి నది పరివాహక ప్రాంత రైతులు. వ్యవసాయాన్ని ఆధారంగా చేసుకుని బ్రతుకుతున్న ఈ గ్రామాల రైతులకు ప్రతి సంవత్సరం గోదావరి వరదల రూపాన యమగండం పొంచి ఉండటంతో, ఇటు పొలం పనులు ప్రారంభించలేక అటు వ్యవసాయం మానేయలేక ఏం చేయాలో పాలుపోక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న రైతన్నలకు ప్రభుత్వం భరోసానిచ్చి, భద్రాచలం నుంచి దుమ్ముగూడెం వరకు సుమారు 24 కిలోమీటర్ల మేరకు కరకట్టను పొడిగించినట్లయితే కొన్ని వేల వ్యవసాయ ఆధారిత కుటుంబాలను ఆదుకున్న వారు అవుతారు అని ఇక్కడి ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## వరదల్లో చిక్కుకున్నవారిని కాపాడేందుకు...

# అగ్రికల్చర్ డ్రోన్లను ఉపయోగించండి..

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు పర్యవేక్షణకు సెక్టోరియల్, జోనల్ అధికారులను నియమించనున్నట్లు చెప్పారు. వరద యొక్క సమాచారాన్ని ప్రజలకు చేరవేసేందుకు ముంపు గ్రామాల ప్రజల ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. విద్యుత్ అంతరాయం లేకుండా పంచాయతీరాజ్, విద్యుత్తు శాఖ అధికారులు ముందస్తుగానే ముంపు గ్రామాల్లో పరిశీలన చేయాలని చెప్పారు. ముంపుకు గురయ్యే అవకాశాలున్న ప్రాంతాల్లో రక్షణ చర్యలు చేపట్టి విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని చెప్పారు. అత్యవసర సేవలకు హెలికాప్టర్ సేవలు వినియోగించుకోవడానికి అనుగుణంగా హెలిప్యాడ్లు ఏర్పాటు చేయాలని రహదారులు భవనాల శాఖ అధికారులకు సూచించారు. అత్యవసర సేవలు కొరకు మొబైల్ సెట్లు వినియోగించేందుకు సెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. గోదావరికి పై నుండి వచ్చే వరద సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేస్తుండాలని చెప్పారు. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు విషయంలో ప్రాధాన్యతలను తెలియచేయడంతో పాటు ఇబ్బందులు రాకుండా ముందస్తుగానే ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అవగాహన కల్పించాలని చెప్పారు. పునరావాస కేంద్రాల్లో ఆహారాన్ని తయారు చేసేందుకు వంట చేసే సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేయు చేయు విధంగా ఫ్లడ్ కంట్రోల్ రూము ఏర్పాటుతో పాటు మండల, జిల్లాస్థాయిలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని చెప్పారు. వరదల సమయంలో గర్భిణి మహిళలు ఇబ్బందులు. పడకుండా ముందస్తు జాబితాను సిద్ధం చేసి సమీపంలోని ఆసుపత్రుల్లో చేర్పించు విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఈడీ క్యాలెండర్ తప్పనిసరిగా ఉండాలని, తనిఖీలో భాగంగా ఏదైనా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ఈడి క్యాలెండర్ అందుబాటులో లేనియెడల షాకాజ్ నోటీస్ జారీ చేయబడునని వైద్య శాఖ అధికారులకు సూచించారు. 108 అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని, సిబ్బందికి ప్రమాదం జరిగినప్పుడు చేపట్టాల్సిన చర్యలు, ప్రాథమిక వైద్యం పై శిక్షణ నిర్వహించాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో వాగులు, వంకలు పొంగి పొర్లుతుంటాయని ప్రజలు దాటే ప్రయత్నం చేయకుండా బారికేడింగ్ చేయాలని చెప్పారు. వాగులు దాటించడం వల్ల ప్రజలతో పాటు పశువులు కూడా ప్రమాదానికి గురయ్యే అవకాశాలున్నాయని, కాబట్టి ముందస్తుగానే సమాచారం ప్రజలకు చేరవేసి రక్షణ చర్యలు పాటించు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వరదల సమయంలో అత్యవసర వైద్య సేవలకు అంతరాయం లేకుండా మందులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. పాము, తేలు కాటు వంటి విష జంతువులకు సంబంధించిన వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని, వ్యాక్సిన్ అందక ఎటువంటి ప్రాణ నష్టం జరిగినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వైద్యాధికారులకు తెలిపారు . సింగరేణి, కేటిపిఎస్, ఐటిసి, నవభారత్ తదితర సంస్థల రెస్క్యూ టీముల సేవలు వినియోగించుకునేందుకు జాబితా అందుబాటులో ఉంచాలని చెప్పారు. వర్షాకాలంలో పశువులు వ్యాధులకు గురికాకుండా టీకాలు వేయు కార్యక్రమాలను చేపట్టాలని పశు సంర్ధక అధికారులను ఆదేశించారు. గుత్తికోయ ఆవాసాల్లో పర్యటించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని చెప్పారు. లయింగ్ ఏరియాల్లో నీటి నిల్వలు లేకుండా డ్రెయిన్లు పరిశుభ్రపరచడం, డ్రైయిన్లు నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని చెప్పారు. విస్తా కాంప్లెక్సు, అశోక్ నగర్ నీటి నిల్వలు లేకుండా ఎత్తిపోసేందుకు మోటార్లను అందుబాటులో ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. వరదనీరు నిల్వ లేకుండా వెళ్లేందుకు డ్రెయిన్లను పరిశుభ్రం చేయాలని చెప్పారు. ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణకు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని బ్లీచింగ్, సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని స్ప్రే చేయించాలని చెప్పారు. మంచినీరు సఫరాకు ఇబ్బంది రాకుండా చూడాలని నీటి వనరులు ముంపుకు గురైతే మంచినీటి సరఫరాకు ఇబ్బంది రాకుండా ప్రత్యాన్నయ చర్యలు చేపట్టాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో మంచినీటి ట్యాంకులను ఈనెల 21 నాటికి పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో శుభ్రపరచాలని, దానిని ఎంపీడీవో ధ్రువీకరించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం వలన ఏ ఒక్క ప్రాణ నష్టం జరిగినా సంబంధిత అధికారుల పైన కఠిన చర్యలు ఉంటాయని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, అన్ని శాఖల అధికారులు మరియుతదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలి

**- ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఐద్వా ఆధ్వర్యంలో ప్రైవేటు విద్యాసంస్థల సర్వే**



**భద్రాచలం,జూన్ 18,ప్రజా జ్యోతి.**

నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యను పారంగా మారుస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఐద్వా పట్టణ కార్యదర్శులు భూపేందర్ సతీష్ బాబు డి సీతాలక్ష్మి లు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని శ్రీ చైతన్య త్రివేణి శ్రీ విద్య విద్యాసంస్థలలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమస్యలపై సర్వే నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలనుఉల్లంఘిస్తూ కార్పొరేట్ స్థాయి ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై అధికారులు చూసీచూరినట్టు యెహరిస్తున్నారని విమర్శించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి పాఠశాలలో 25 శాతం మంది విద్యార్థులకు ఉచిత విద్య అందించాల్సి ఉండగా అవేమీ ఇక్కడ అమలు జరగటం లేదని వేళలో ఫీజులు వసూలు చేస్తూ పుస్తకాల పేరుతో మరి ఇంతగా దోపిడీ చేసుకుంటున్నారని ఆరోపించారు. స్కూల్ నిర్వహించే బస్సులు సైతం ఫిట్నెస్ లేకుండా కనీస భద్రత కూడా లేకుండా వస్తున్నారని ఆర్టిఏ అధికారులు విద్యాసంస్థల నిర్వహించే బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కోరారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి ప్రతి విద్యా సంస్థ ముందు ఫీజుల పట్టికను ఉంచాలని అదేవిధంగా పేరెంట్స్ కమిటీలను ఏర్పాటు చేసి ఫీజులు నియంత్రణ చేపట్టాలని కనీస చట్టాలను కూడా పాటించని విద్యాసంస్థలపై కఠినంగా వ్యవహరించకపోతే ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఐద్వా ఆధ్వర్యంలో పోరాటాలు ప్రారంబిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి రాధా కనక శ్రీ సిఐటియు నాయకులు సంతోష్ కుమార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అందని ద్రాక్షలా మారుతున్న వైద్యం

**- ఏరియా ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు పెంచాలి..**
**- పేదలకు మెరుగైన వైద్యం అందించాలి**
**- అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి..**
**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు..**



**భద్రాచలం, జూన్ 18, ప్రజాజ్యోతి**

200 పడకల ఆసుపత్రిగా భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి చెందినా కావలసిన వైద్యులు అందుబాటులో లేకపోవడం, వైద్య పరికరాలు అందుబాటులో లేకపోవడం, సరిపడా స్టాఫ్ లేకపోవడంతో పేదలకు వైద్యం అందని ద్రాక్ష పండులా ఉన్నదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం నాదెళ్ల లీలావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ వర్షాకాలం ప్రారంభమైనందున విష జ్వరాలు, అంటు వ్యాధులు,ప్రభలే అవకాశం ఉందని అందువల్ల ముందస్తుగా వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని ఆయన అన్నారు. నాలుగు రాష్ట్రాలకు కేంద్రంగా ఉన్న భద్రాచలంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సరిపడా వైద్యులు లేక వైద్య పరికరాలు లేక నర్సింగ్ స్టాఫ్ లేకపోవడంతో పేదలకు సక్రమంగా వైద్యం అందడం లేదని ఆయన అన్నారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సమస్యలు పరిష్కరించడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అయినా భద్రాచలం హాస్పిటల్ అభివృద్ధిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. భద్రాచలం పట్టణంలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ గృహాలను అర్హులైన పేదలకు పంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శివర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి ,ఎన్ నాగరాజు, జీవనజ్యోతి, జి లక్ష్మీకాంత్, ఎస్ భూపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత అభ్యర్థులకు సింగరేణి నిపుణుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి

**- యస్ ఓ టు జీఎంకు వినతి పత్రాన్ని అందించిన టి.బి.జి.కె.యస్ నాయకుడు నాగెల్లి**



**మణుగూరు, జూన్ 18, ప్రజాజ్యోతి:**

అంతర్గత కార్మికుల ద్వారా సంస్థలో ఖాళీగా ఉన్న వివిధ కేటగిరీలైన ఈ.పి ఆపరేటర్ట్రైనీ, ఎలక్ట్రీషియన్ , ఫిట్టర్, ,మెకానికల్ ,ఎలక్ట్రికల్ ఫోర్ మెన్, క్లర్క్స్ , ఫారెస్ట్ జూనియర్ అసిస్టెంట్, అకౌంట్స్ ఆఫీసర్, యం.జి.టి, జె.యం.ఈ.టి తదితర పోస్ట్ లను భర్తీ చేయడానికి యాజమాన్యం నిర్వహించే వ్రాత పరీక్షలకు సంబంధించిన శిక్షణను వృత్తి విద్య శిక్షణ కేంద్రం ద్వారా ఇప్పించి కార్మిక ఉజ్వల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయాలని కోరుతూ ఏరియా యస్ ఓ టూ జి యం శ్యామ్ సుందర్ కి మణుగూరు ఏరియా టి బి జి కె యస్ నాయకులు నాగెళ్ళి వినతి పత్రాన్ని అందజేశారు. సంస్థ ప్రయోజనాలు, కార్మిక శ్రేయస్సు ను దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం భర్తీ చేసే అంతర్గత పోస్ట్ లు కార్మికులకు, సంస్థకు మేలైన ప్రయోజనాలు చేకూరుస్తాయని తెలిపారు... కారుణ్య నియామకాలు, డిపెండెంట్ విధానం ద్వారా కొలువులో చేరిన తర్వాత ఖాళీగా ఉన్న పోస్ట్ లు భర్తీ కావడం అంతర్గత అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం తో. కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు..చదువు కున్న యువతనే అధిక సంఖ్యలో ఉండడం వల్ల అంతర్గత పోస్ట్ లకు విపరీతమైన పోటి నెలకొంది..సింగరేణి సి యండి బలరాం గారు పూర్తి పర్యవేక్షణ నడుమ అంతర్గత పోస్ట్ లు భర్తీ కానున్న దృష్ట్యా పైరవీలు,మధ్యవర్తులు, కార్మిక సంఘాల నాయకుల వైపు ఏ ఒక్క కార్మికుడు దృష్టి సారించకుండ శిక్షణ పైనే దృష్టి సారిస్తూ కసరత్తు చేస్తున్నారు.. అంతర్గత పోటీల్లో అర్హత సాధించాలంటే ప్రశ్న పత్రంలోని ప్రతి మార్కు ఎంతో విలువతో కూడుకున్నది.. వ్రాత పరీక్ష లో అడిగే ప్రశ్నలు అదిక భాగం సింగరేణికి చెందినవి ఉండడం వల్ల సంస్థ పై మరింత అవగాహన ఉన్న అనుభవజ్ఞ నిపుణుల బోధన అంతర్గత అభ్యర్థులకు చాలా అవసరం అవు తుంది.. అంతా మేధో సంపత్తి కలిగిన అనుభవజ్ఞులైన అధికారులు మన మణు గూరు ఏరియా లో కలిగి ఉండడం దానికి తోడు ప్రజ్ఞాశాలి అధ్యాపక బృందం కూడా వృత్తి విద్య శిక్షణ కేంద్రంలోనే ఉండడం వల్ల అందరి సహాయ సహకా రాలతో అంతర్గత అభ్యర్థుల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని నిపుణుల ద్వారా వృత్తి విద్య శిక్షణ కేంద్రం లో బోధన శిక్షణ ఇచ్చే విధంగా యాజమాన్యం చొరవ చూపాలని అయన విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్ కుమార్, నాగేశ్వర రావు, మహేష్, వినయ్, శ్రీనివాస్, రమేష్, రేవన్ పాల్గొన్నారు.

## తులసమ్మ చెరువు మరమ్మతులు చేయాలి



**దుమ్ముగూడెం,జూన్ 18,ప్రజా జ్యోతి.**

దుమ్ముగూడెం మండలంలో నారాయణరావు పేట గ్రామపంచాయతీ పరిది లో గల పాలూరు పేట గంగారం ప్రాంతంలో ఉన్న తులసమ్మ చెరువు 2013 సంవత్సరానికి ముందు నిర్మించిన ఈ చెరువు కింద 300 ఎకరాలకు పైగా వరి పంట సాగు అవుతుంది. చెరువు కట్ట మెయిన్ గేటు దొంగలు ఎత్తకపోవడం పొలాల్లోకి నీళ్లు బారే కాలువలో పూడిక తీయకపోవడం వల్ల 10 సంవత్సరాలుగా పంట పొలాలకు సాగునీరు అందట్లేదని రైతులు మొత్తుకుంటున్న ఈ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. చెరువును సంద ర్శించిన సిపిఐ ఎంఎల్ మాసులైన దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయ న్న మాట్లాడుతూ.. రైతుల పంట పొలాలకు ఆధారంగా ఉన్న తులసమ్మ చెరు వును మరమాతులు చేసి నూతన ప్రభుత్వం ఆదుకోవాలని కాలువ పూడిక తీయాలని పొలాల్లోకి నీళ్లు వదిలి కాలవ గేటు వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు ముత్తయ్య ఈశ్వర్ సాగర్ ప్రసాదు పాల్గొన్నారు.

## పాయంని పరామర్శించిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు రావులపల్లి



**భద్రాచలం, జూన్ 18, ప్రజాజ్యోతి:**

పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అమ్మ పాయం రాములమ్మ నిన్న మరణించినారు. మణుగూరులోని పాయం వెంకటేశ్వర్లు స్వగృహంలో పాయంని పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్ . వారితో పాటు బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు అకోజు సునీల్ కుమార్. ఐనాల రామకృష్ణ. అక్కి నర్సింహారావు. వింజం నాగసాయి తదితరులు ఉన్నారు.

## అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ పేరిట లేఖ విడుదల చేసిన ఆజాద్

**భద్రాచలం, జూన్ 18, ప్రజాజ్యోతి:**


భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

ఏడుగురాళ్లపల్లి తునికాకు కాంట్రాక్టర్ ను ప్రజలు క్షమించరు. ఏడుగు రాళ్లపల్లి తునికాకు కాంట్రాక్టర్ పింగళి సంపత్ రెడ్డి ప్రజలను మోసం చేసినం దుకే తునికాకు బోరాలను దగ్ధం చేశాం. మోడం కొట్టిన కూలీలకు కాంట్రాక్టర్ నేటికీ పూర్తిస్థాయిలో కూలి చెల్లించలేదు. అగ్రిమెంట్ ప్రకారం తునికాకు కూలీలకు చెల్లిం చాల్సిన డబ్బులు చెల్లించకుండా ప్రజల సమక్షంలో జరిగిన తునికాకు ఒప్పందా లను ఉల్లంఘించి కూలీల దగ్గర నుంచి తక్కువ ధరలకు తురికాకు సేకరిం చేం దుకు ప్రయత్నం చేశారు. కళ్ళేదారుల కమిషన్ తో పాటు ఇతర పనులకు కూలీలకు చెల్లించాల్సిన డబ్బులు విషయంలో కూడా ఒప్పందాలను ఉల్లం ఘించి తన ఇష్టారాజ్యంగా ఈ ప్రాంతంలో పనులు చేయించుకొని భారీ మొత్తంలో లాభాలను పొందాలని అత్యాశకు వెళ్లా డు. తనకున్న పలుకుబడిని ఉపయోగించుకొని ప్రభుత్వం, పోలీసుల అండ దండలతో అమాయకులైన పేదలను వంచించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశాడు. ఆదివాసీ మహిళలను శారీరకంగా లోబర్చుకునేందుకు ప్రయత్నా లు చేశాడు. కూలీలను డబ్బులు అడిగితే నోటికి వచ్చిన బూతులు తిట్టి భయ పెట్టాలని చూశాడు. దీని పర్యవస రంగా ప్రజల అభీష్టం మేరకు కాంట్రాక్టర్ సేకరించిన తునికాకులను దగ్ధం చే యాల్సి వచ్చింది. భవిష్యత్తులో పింగళి సం పత్ రెడ్డి లాంటి కాంట్రాక్టర్లు ఏజె న్సీలో ఆకు సేకరణకు వస్తే ప్రజల చేత శిక్ష తప్పదు అని హెచ్చరి స్తున్నాం. అంటూ లేఖ తో ప్రధానంగా ప్రస్థావించిన మావోయిస్టు అగ్రనేత నేత ఆజాద్.

# భళా... గిరి బిడ్డ...!

**- జాతీయస్థాయిలో ప్రతిభ**


**- అథ్లెటిక్స్ పోటీలో విద్యార్థినికి రజత పతకం**

*భద్రాచలం, జూన్ 18, ప్రజాజ్యోతి:*



జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలో భద్రాచలం గిరిజన గురుకులంకు చెందిన విద్యార్థిని అద్వితీయ ప్రతిభ కనబరిచి రజత పతకాన్ని సొంతం చేసుకుంది. చత్తీస్గడ్ రాష్ట్రం బిలాస్ పూర్ లో 19వ నేషనల్ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు జూన్ 15,16, 17 వ తేదీల్లో జరిగాయి. ఈ పోటీల్లో భద్రాచలం గిరిజన గురుకులానికి చెందిన హెచ్ఇసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న టి శ్రీ తేజ పాల్గొని రజత పతకాన్ని కైవసం చేసుకుంది. మారు మూల ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఈ గిరిజన విద్యార్థిని జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని తన ప్రతిభ చాటటం విశేషం. తమ కళాశాలకు చెందిన శ్రీ తేజ జాతీయ స్థాయిలో రాణించటం పట్ల భద్రాచలం గిరిజన గురుకుల ప్రాం తీయ సమన్వయ అధికారి తుమికి వెంకటేశ్వరరాజు, భద్రాచలం గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ ఎం. దేవదాసు ప్రత్యేకంగా అభినందించా రు. భవి ష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించా రు. జాతీ యస్థా యిలో అథ్లెటిక్స్ పోటీల్లో తెలంగాణ నుంచి పాల్గొని ఉత్తమ ప్రతిభ కన బరిచి న భద్రాచలం గురుకులంకు చెందిన శ్రీ తేజను గిరిజన గురుకులాల సెక్రట రీ కే సీతా మహాలక్ష్మి ఐఏఎస్ ప్రత్యేకంగా ప్రశంసించినట్లు ప్రిన్సిపాల్ ఎం దేవదాసు ఈ సందర్భంగా వెల్లడించారు.

# భజన వారింటికి విచ్చేసిన ఎంపీ బలరాం నాయక్



*బూర్గంపాడు, జూన్ 18, ప్రజాజ్యోతి:*

తేనేటి విందు కు హాజరుమహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ నేడు బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ న్యాయవాదిభజన సతీష్ కుమార్ వారింటికి తేనేటి విందుకు విచ్చేసిన సందర్భంగా బలరాం నాయక్ నీ మర్యాదపూర్వకంగా కలిసి సీతారాముల వారి జ్ఞాపికను అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించినబూర్గంపహాడ్ కాంగ్రెస్ శ్రేణులు. ఈ కార్యక్రమంలోబూర్గంపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండె వెంకన్న మరియు దేగల రాజు యాదవ్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వసతి గృహాల్లో దోమల మందు పిచికారి



*బూర్గంపాడు, జూన్ 18, ప్రజాజ్యోతి*

మండల కేంద్రమైన బూర్గంపాడు లోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలు ఎస్సీ , ఎస్టీ, బీసీ హాస్టల్స్, కేజీవిబి, ముస్లిం మైనారిటీ, టీఎస్ ఆర్ జె సి మొదలగు హాస్టల్స్ నందు ముందస్తు చర్యలో భాగంగా జ్వరాల వ్యాప్తిని అరికట్టేందుకు దోమలు మందు పిచికారి కార్యక్రమం పిహెచ్సి బంజర వైద్యాధికారి డాక్టర్ లక్ష్మి సాహితి ఆధ్వర్యంలో స్ప్రేయింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ సాహితి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని సబ్ యూనిట్ ఆఫీసర్ జీతూ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సోమ్లా, హెచ్ ఎస్ బి వివి రమణమూర్తి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ మంజూరుకు కృషి చేస్తా

**- జిల్లా నూతన కలెక్టర్ జీతేష్ హామీ**

*బూర్గంపాడు, జూన్ 18, ప్రజాజ్యోతి:*



మండల కేంద్రమైన బూర్గంపాడు లో అంబేద్కర్ కమ్యూనిటీ హాలు మంజూరికు కృషి చేస్తానని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్ జితేష్ వి పాటేల్ అన్నారు. మంగళవారం బూర్గంపాడు లోని ఏబిఆర్ యూత్ ఆధ్వర్యంలో నూతన కలెక్టర్ కు కలెక్టరేట్లో వినతి పత్రాన్ని అందజేసి, జిల్లా కలెక్టర్ కు శుభా కాంక్షలు తెలిపారు. మండల కేంద్రమైన బూ ర్గంపాడు లో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని, ఈ హాలు లేకపోవడం వల్ల ఫంక్షన్లు, శుభ కార్యాలు చేసుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతు న్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి ఏబిఆర్ యూత్ తీసు కువెళ్ళింది. ఈ విషయంపై స్పందిస్తూ కలెక్టర్ మాట్లా డుతూ కమ్యూనిటీ హాల్ మంజూరుకు తప్పకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చా రు. గ్రామాలలో విద్య వ్యవస్థలు ప్రతిష్ట చేయాలని, ఇందుకు యువత నడుం బిగించాలని ఆయన పేర్కొన్నారు అదేవిధంగా నాటుసారా, గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా యువతను చైతన్యం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. బూర్గంపాడు లో ప్రభుత్వ స్థలం విషయంపై పరిశీలన చేసి అంబేద్కర్ కమ్యూనిటీ హాలు మంజూరుకు కృషి చేస్తానని ఏబీ ఆర్ యూత్ కు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ జర్నలిస్టు తోకల మోహన్ రావు, బూర్గంపాడు ఏబిఆర్ (అంబేద్కర్) యూత్ నిర్వాహ కులు కేసుపాక పుల్లయ్య, తోకల రవి ప్రసాద్, కేసు పాక రవికుమార్, అలవాల దుర్గాప్రసాద్, నంది పాడు పండు, కేసుపాక రాజేష్, కేసుపాక మల్లేశ్వరరావు, కేసుపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాయం వెంకటేశ్వర్లను పరామర్శించిన సిపిఐ జిల్లా నాయకులు

*మణుగూరు రూరల్, జూన్ 18, ప్రజాజ్యోతి:*

పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తల్లి పాయం రాములమ్మ సోమవారం మృతి పొందారు. విషయం తెలిసిన సిపిఐ జిల్లా నాయకులు మంగళవారం పాయ0 వెంకటేశ్వర్లు ని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా , సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య , సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జంగం మోహన్రావు, నాయకులు సోంది కుటుంబరావు ,ఎస్ కే సర్వర్, మంగి వీరయ్య కొత్తపల్లి సీతారాములు, ఎడారి రమేష్, కనితి సత్యం తదితరులు పాల్గొన్నారు. ధైర్యంగాఉండాలని వారు అన్నారు.



# అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలి

*టేకులపల్లి, జూన్ 18, ప్రజాజ్యోతి:*

అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో టేకులపల్లి ప్రాజెక్టు అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ ఐసిడిఎస్ లో 1975 నుంచి గౌరవ వేతనం పేరుతో అంగన్వాడి కేంద్రాలను నిర్వహణ చేస్తున్నామన్నారు. చాలీచాలని తక్కువ వేతనం పొందుతూ కుటుంబ పోషణం భారంగా జీవితాలను వెల్లదీస్తున్నామని పేర్కొన్నారు. అంగన్వాడి టీచర్లకు కనీస వేతనం రూ. 26 వేలు, హెల్పర్ల కు రూ. 21 వేలు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో 24 రోజుల సమ్మె పోరాట ఫలితంగా అంగన్వాడి టీచర్లకు రూ. 18వేలు, హెల్పర్లకు రూ. 15వేలు వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రజాపాలన ప్రభుత్వం డిమాండ్ చేసిన వేతనాన్ని ఇస్తామని అంగన్వాడి టీచర్లకు రూ. 26 వేలు, హెల్పర్లకు రూ. 21 వేల వేతనాలను పెంచుతామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. అదేవిధంగా రిటైర్మెంట్ అయిన తర్వాత అంగన్వాడి టీచర్లకు రూ. 2 లక్షలు, హెల్పర్లకు రూ.



1 లక్ష ఇస్తామని గత ప్రభుత్వం సమ్మె కాలంలో తెలియజేయడం జరిగిందని తెలిపారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం టీచర్లకు రూ. 1 లక్ష, హెల్పర్ కు రూ. 50 అని జీవో ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు వై. ఇందిరా, బి. నీరజ, కె. రాంబాయి, వి. సంధ్యారాణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో పర్యటించిన డైరెక్టర్ (ఆపరేషన్ అండ్ పా)







*ఇల్లందు, జూన్ 18, ప్రజాజ్యోతి:*

ఇల్లందు ఏరియాలో సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్ అండ్ పా) ఎన్వికే. శ్రీనివాస్ మంగళవారం కోయగూడెం, ఇల్లందు లో విస్తృతంగా పర్యటించారు. కోయగూడెం, జెకె5 ఓసిలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఓసి పని స్థలాలను సందర్శించి అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జియం జాన్ ఆనంద్ ను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాటాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు లక్ష్యాలను అధిగమించాలని, వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలన్నారు. అదేవిదంగా నూతనంగా ఏర్పాటు చేయనున్న పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కొరకు గతంలో పరిశీలించిన స్థలాన్ని పరిశీలించి ఈ పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్, సహజ వనరులను వినియోగించి విద్యుత్ ఉత్పత్తి చేస్తుందన్నారు. ఈ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లయితే, ఇల్లందు ఏరియా మనుగడకు దోహదపడుతుందని, ఇల్లందుకు పూర్వ వైభవం వస్తుందని తెలిపారు. అనంతరం ఇల్లందు ఏరియా హాస్పిటల్ లో వార్డులు, మెడికల్ స్టోర్, జనరల్ మేనేజర్ కార్యాలయంలో అన్ని విభాగాలను తనిఖీ చేశారు. నూతన జెకె5, కేఓసి పనులను, జిఎం ఆఫీస్ లో వివిధ విభాగాలలో వివరాలను సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకొని, తగు సలహాలు, సూచనలు చేశారు. ఏరియా జియం జాన్ ఆనంద్, ఎస్ఓటూ జియం మల్లారపు మల్లయ్య, జెకె ప్రాజెక్ట్ అధికారులు బొల్లం వెంకటేశ్వర్లు, మేనేజర్ ఎస్. సుమన్, సేఫ్టీ ఆఫీసర్ శివ ప్రసాద్, సర్వే అధికారులు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

- దోమల నివారణకు ప్రాధాన్యతను ఇవ్వండి..
- వ్యాధులకు దూరంగా ఉండండి
- వినాయకపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యుడు రాందాస్
- మలేరియా ప్రభావిత గ్రామాల్లో దోమల మందు పిచికారి





**అశ్వారావుపేట, జూన్ 18 ప్రజాజ్యోతి:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతు, దోమల నియంత్రణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతను ఇవ్వాలని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రాందాస్ అన్నారు. శనివారం సబ్ యూనిట్ అధికారి అజ్మీర వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వినాయక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మలేరియా ప్రభావిత మొదటి విడత దోమల మందు పిచికారిని డా. రాందాస్ పాత రెడ్డిగూడెం, కొత్త రెడ్డిగూడెం, గ్రామలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిల్వ ఉండే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అలా ఉండటం వల్ల దోమలు పెరుగుతాయన్నారు. అందువలన నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధుల బారిన పడకుండా ఉండాలన్నారు. ప్రజలకు అనారోగ్య సమస్యలు కనిపిస్తే క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందిని సంప్రదించి ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి పరీక్షించుకోవాలని అక్కడ అన్ని పరీక్షలు చేసి చికిత్సకు అవసరమైన మందులు కూడా అందిస్తామన్నారు. పాత రెడ్డిగూడెం గ్రామంలో 131, కొత్త రెడ్డిగూడెం గ్రామంలో 21 గృహాల్లో మొత్తం 152 గృహాల్లో దోమల దోమల నివారణ మందు పిచికారి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ రాజు, హెచ్ ఎస్ శ్రీనివాస్ ఎంటిఎస్ విజయరెడ్డి, ఏఎన్ఎం బూబినాంచారి, రాములమ్మ, ఎం ఎల్ హెచ్ పి కృష్ణవేణి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ టీచర్స్ సమస్యలపై ఐసిడిఎస్ సిడిపిఓకు వినతిపత్రం అందజేత




**బూర్గంపహాడ్, జూన్ 18, ప్రజాజ్యోతి:** బూర్గంపాడు మండలం ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయం లో సిడిపిఓకి అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి సమస్యలపై వినతి పత్రం అందజేశారు . యూనియన్ కార్యదర్శి రెడ్డి అరుణ ఏఐటియుసి కార్యదర్శి మల్లికార్జున్ మాట్లాడుతూ ఐసిడిఎస్ లో 1975నుండి గౌరవవేతనం పేరుతో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ చేస్తున్నాం చాలీచాలని తక్కువ వేతనం పొందుతూ కుటుంబ పోషణ భారంగా జీవితాలని వెల్లదీస్తున్నారుఅంగన్వాడి టీచర్స్ కనీస వేతనం 26,000 హెల్పర్లకు 21,000 ఇవ్వాలని గత అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నాం ముఖ్యంగా వారికి సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలి టీఏడీఏలు అందించాలి అంగన్వాడి టీచర్ కు ట్యాబ్ ఇవ్వాలి అదనపు ఏపీపీఎస్ ని రద్దు పరచాలి . బిఎల్ఓ డ్యూటీలను రద్దు పరచాలి . పెండింగ్ ఇంటి అద్దెలు . గ్యాస్ బిల్ బిల్లులు వెంటనే చెల్లించాలి . అంగన్వాడీ కేంద్రాలు లకు పక్క భవనాలు టాయిలెట్స్ త్రాగునీరు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలి . ఖాళీగా ఉన్నటువంటి టీచర్ ఆయా పోస్టు భర్తీ చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు హంస వేణి, రత్న కుమారి,మంగ తయార్,విజయలక్ష్మి ,సుశీల నాగలక్ష్మి , పాల్గొన్నారు.

# కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

- ఆశ్రమం హాస్పిటల్(ఏలూరు) ఆధ్వర్యంలో కెమిలాయిడ్స్ ఫ్యాక్టరీలో ఉచిత వైద్యశిబిరం





**అశ్వారావుపేట, జూన్ 18, ప్రజాజ్యోతి:** నియోజకవర్గ కేంద్రంలోని కెమిలాయిడ్స్ ఫ్యాక్టరీలో కార్మికులకు ఆశ్రమ హాస్పటల్ ఏలూరు వారి ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని సంస్థ మేనేజర్ వేలూరు సుబ్రహ్మణ్యం ప్రారంభించి ముందుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకుని కార్మికులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరం అయిన వారికి ఉచితంగా మందులు అందించారు. మేనేజర్ వేలూరి సుబ్రమణ్యం మాట్లాడుతూ నిత్యం శారీరిక శ్రమ తో కూడిన జీవనాన్ని కొనసాగిస్తున్న కార్మికులకు ఉచితంగా వైద్య సహాయం అందించేందుకు ఈ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధునాతన వైద్య పరికరా లతో కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించినం దుకు ఆశ్రమం హాస్పటల్ వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వేణుగోపాల్, శ్రీనివాసరాజు, రామానుజం, పద్మజ, బొమ్మ కంటే శ్రీనివాస్, ఆశ్రమ హాస్పిటల్ ఎండి రాఘవ రామ్ డాక్టర్లు రామ్ నాథ్, అఖిల్, విద్యాసాగర్, పూర్ణ సాయి, హాస్పిటల్ పిఆర్ఓ మాదేష్, తదితరులు పాల్గొన్నారు.


# ఐఎఫ్టియు ఏరియా మహాసభను జయప్రదం చేయండి



**జూలూరుపాడు, జూన్ 18, ప్రజాజ్యోతి** జూలూరుపాడు లో ఈ నెల 20 జరుగుతున్న భారత కార్మిక సంఘాల సమాఖ్య కొత్తగూడెం ఏరియా మహాసభ ను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో మహాసభ గోడ ప్రతులను కార్మికులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం గోపాలరావు మాట్లాడుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య అన్ని వర్గాల కార్మికుల హక్కులకై పోరాటాలను చేస్తుందని తెలిపారు. సింగరేణి కాంటాక్ట్ కార్మికులు విద్యుత్ కార్మికులు,గ్రామపంచాయతీ ,భవన నిర్మాణం, హమాలి ,మధ్యాహ్నం భోజన వర్కర్లు, ఆశా కార్యకర్తలు ,అంగన్వాడి వర్కర్లు ,హాస్టల్ వర్కర్స్, కేజీబీవీ వర్కర్స్ ,ఆటో కార్మికులు ,మొదలగు వారి సమస్యల పరిష్కారం కోసం ఐఎఫ్టియు నిరంతరం పోరాటాల్లో ముందుంటుందని అన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల సాధనకై ఐఎఫ్టియు పోరాడుతుందని గోపాలరావు తెలిపారు. మహాసభల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల చర్చించి పోరాట మార్గాలను ఎంచుకోవడం జరుగుతుందని తెలిపారు. మహాసభల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఐఎఫ్టియు నాయకులు రాయల సిద్దు, ధన వంతురావ్, రాజు, వెంకటమ్మ, నాగ, రాము, బీమా, సురేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల చెర నుండి చెరువును కాపాడండి






**జూలూరుపాడు, జూన్ 18, ప్రజాజ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పరిధిలో ఉన్న కాకర్ల గ్రామ శివారులో గల ఎర్రవాగు చెరువు భూమిని కబ్జా కోరల్లో చిక్కుకుందని దాన్ని కాపాడండి అంటూ భారతీయ గోరు బంజారా పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ జూలూరుపాడు మండల తహసీల్దార్ స్వాతి బిందు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకర్ల చెరువు సరిహద్దులు నిర్మించి ప్రభుత్వ భూములతో పాటు చెరువు కూడా ఆక్రమించుకున్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు . చెరువులు ఆక్రమణలకు గురవుతున్నా రెవెన్యూ యంత్రాంగం మాత్రం నిద్రమత్తులో జోగుతున్నదని కబ్జాల నుంచి చెరువులను కాపాడాలని బానోత్ దుర్గాప్రసాద్ అధికారులను వేడుకుంటున్నారు.

# క్రికెటర్ రవి కిరణ్ కుటుంబానికి ఆర్థిక సాయం



**ఇల్లందు, జూన్ 18, ప్రజాజ్యోతి:** గత వారం రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన క్రికెటర్ రవికుమార్ కుటుంబానికి మంగళవారం ఇల్లందు క్యాంప్ 11 తరపున రూ. 22,500 నగదు, 50 కేజీల బియ్యాన్ని అంద చేశారు. అంతే కాకుండా వారి కుటుం బానికి అన్నివేళలా అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాయ్ని కుమార్, సిహెచ్. రమేష్, మోకాళ్ళ శేఖర్, సుధీర్ కుమార్, యాకూబ్, సాయి, వంశి, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.